Au-1
L-6

# ఫారం-6

(చట్టం- 30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ -1 రూల్ 19 ప్రకారం)

## తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యు (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్,/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ)

## ప్రాథమిక నోటిఫికేషన్

ఫైలు నెం. ఎఫ్/64/2015, తేది: 27-10-2016.

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, నార్కట్‌పల్లి మండలం, ఔరవాణి గ్రామములో భూమి విస్తీర్ణం ఎ. 1.35 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు యందుగల ఉదయ సముద్రము లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ (U.S.L.I.S) డి-1 ఎల్.యం.సి. కి.మీ. 6.023 నుండి 6.285 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1 ) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

రిక్విజేషన్ అథారిటీ లేఖ నెం. ఇ.ఇ./ఎ.యం.ఆర్.ఎస్.ఎల్.బి.పి./డి.2/డిబి/ఎ.ఇ.(టి)/జె.టి.ఓ/242-యం, తేది: 20.05.2016ను సమర్పిస్తూ ఇట్టి ప్రాజెక్టు ఇ.ఐ.ఎ. చేయబడినది అని తెలిపినారు. కావున చట్టం 2013 లోని సెక్షన్ 6 (2) ప్రకారము ఎస్.ఐ.ఎ.ను మినహాయించనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశాలకు జాయింట్ కలెక్టరు మరియు ఆదనపు జిల్లా మేజిస్ట్రేటు నల్లగొండ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 19, రెవిన్యూ (జె.ఎ. అండ్ ఎల్.ఎ), తేది: 11.02.2015 ప్రకారము ప్రాజెక్టు ఆడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, నార్కట్‌పల్లి మండలంలోని ఔరవాణి గ్రామములో విస్తీర్ణం ఎ. 1.35 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

**మండలం: నార్కట్‌పల్లి** **గ్రామం: ఔరవాణి**

| సర్వే నెం,/ భూమి స్వభావము హక్కు స్వభావము విస్తీర్ణము ( ఎ. గుం.) | భూసేకరణ విస్తీర్ణం (ఎ. గుం.) | పట్టాదారు (ప)/అనుభవదారు (అ) పేరు మరియు తండ్రి /భర్త పేరు | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 108 ఖుష్కి /పట్టా 1.09 | 0.24 1/2 | జీడిమడ్ల చలపతి రెడ్డి తం: సత్తిరెడ్డి | --- |
| | 0.24 1/2 | జీడిమడ్ల శ్రీనివాస్ రెడ్డి తం: సత్తిరెడ్డి | --- |
| | --- | సిరుడు సక్కుబాయి భ: లింగారెడ్డి | --- |
| | --- | గుత్తా సత్తిరెడ్డి తం: లింగారెడ్డి | --- |
| | --- | శంకర్‌రెడ్డి తం: | --- |
| | --- | జీడిమడ్ల సత్తిరెడ్డి తం: చల్లారెడ్డి | --- |
| | --- | అంజిరెడ్డి తం: రామయ్య | --- |
| 109 ఖుష్కి /పట్టా 0.26 | 0.26 | కొమిరెడ్డి సత్తిరెడ్డి తం: మల్లారెడ్డి | --- |
| | --- | సిరుడు వేణుగోపాల్‌రెడ్డి తం: అనంతరెడ్డి | --- |
| | --- | వేమిరెడ్డి నిర్మల భ: | --- |
| | 1.35 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమంలోని సెక్షన్ (11) 1 ప్రకారం సంబంధిత భూ యాజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు ( భూ.సే.), ఏ.యం. ఆర్.పి, యూనిట్-4, జి.వి. గూడెం, నల్లగొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), ఏ.యం. ఆర్.పి, యూనిట్-4, జి.వి. గూడెం, నల్లగొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి అనుమతి లేకుండా ప్రాధమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధించిన భూ యాజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టరు నల్లగొండ గారికి లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే),
ఏ.యం. ఆర్.పి, యూనిట్.-4,
నల్లగొండ.

జిల్లా కలెక్టరు,
నల్లగొండ